# గొప్ప దేశభక్తుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు

-ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా జయంతి వేడుకలు



పాలిటెక్నిక్ కళాశాలలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళలర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

**ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త**

మన్యం వీరుడు అల్లూ్లరి సీతారామరాజు గొప్ప దేశభక్తుడని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎన్.సులోచన పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అలూ్లరి సీతారామరాజు 126వ జయంతిను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అల్లూ్లరి జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక ఆధ్యాయమని సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దానికొరకే 27 ఏళ్ల వయసులోనే తన ప్రాణాలు అర్పించిన స్ఫూర్తి ప్రధాతని ఆయన పోరాట పటిమను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.వెంకటేష్‌నాయక్, అధ్యాపకులు బి.చంద్రంబాబు, జి.రాజేష్‌కుమార్, సి.చంద్రమోహన్, సి.వి.చైతన్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ, ట్రిపుల్ యియియి విభాగాధిపతి సాంకేతిక మాధ్యమం ద్వారా విద్యార్థులకు సందేశమిచ్చారు.

# రేపు పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బహిరంగ వేలాలు

- ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్

**ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 6వ తేదీన గురువారం బహిరంగ వేలాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రటకనలో తెలిపారు. భక్తుల తలనీలాలు సేకరణ, టెంకాయలు విక్రయం, కొబ్బరి చిప్పలు సేకరణ, పాత్ర సామానులు బాడుకలు ఇచ్చుకొను హక్కుతోపాటు కలకలుపు బియ్యం బేడలను విక్రయించడానికి బహిరంగ వేలాలు నిర్వహిస్తున్నామన్నారు. సంవత్సరం కాల పరిమితికి నిర్వహిస్తున్న వేలాల్లో పాల్గొనదలచిన పాటదారులు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. దేవస్థానానికి బకాయిలు ఉన్నవారు, ఇతరత్రా లావాదేవీలు కల్గిన వారు వేలాల్లో పాల్గొనరాదని వేలం ముగిసిన వెంటనే హెచ్చు పాటదారు పాట మొత్తంలో సగం చెల్లించి రసీదు పొందాల్సి ఉంటుందన్నారు. మిగిలిన మొత్తాన్ని నెలరోజులలోపు చెల్లించాల్సి ఉంటుందని అలా చెల్లించని పక్షంలో వేలం రద్దుచేసి తిరిగి వేలం వేయడం జరుగుతుందని ఈఓ వివరించారు.

# మాయ మాటలతో విద్యార్థులను మోసం చేస్తున్న సీయం జగన్

- 'ఫీజు ఎక్కడ కంస మామ?' పోస్టర్ల విడుదలలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు



ఫీజు ఎక్కడ కంస మామ? పోస్టర్లు విడుదల చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

**ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యోగులను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాయమాటలతో మోసం చేస్తున్నారని టీఎన్ఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడు ప్యారం భరత్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్ విమర్శించారు. పట్టణంలోని స్థానిక ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల వద్ద మంగళవారం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన ఫీజు ఎక్కడ కంస మామ? వాల్‌పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి వారు విడుదల చేసి వాటిని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల గోడలకు అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా రాష్ట్రంలో జగన్ పాలన సాగుతోందని విద్యా దీవెనతో మోసం చేస్తూ అమ్మఒడికి అడ్డంకులు సృష్టిస్తూ పెండింగ్‌లోవున్న ఫీజు బకాయిలు విడుదల చేయకుండా కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్నారని వాపోయారు. 2024లో నారా చంద్రబాబునాయుడు సీయం అయితేనే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిన విద్యావ్యవస్థ గాడిలోకి వస్తుందన్నారు. ఓట్ల రాజకీయాలు చేస్తున్న జగన్‌వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతోందని వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముష్టూరు శివ, ధనరాజ్, అఖిల్, గురు ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కులధృవీకరణ పత్రంకై ఓ అర్జీదారుడు హల్‌చల్

- ఎంత మొత్తం డిమాండ్ చేస్తారు ఇస్తానంటూ తహశీల్దార్‌పై ఆగ్రహం

**గుంతకల్లు, జూలై 04 ప్రభాతవార్త**

గుంతకల్లు పట్టణ పరిధిలోని సత్యనారాయణపేటకు చెందిన ఎ.మనోహర్ అనే వ్యక్తి కులధృవీకరణ పత్రంను డిమాండ్ చేస్తూ తహశీల్దార్‌ను నిలదీసిన సంఘటన స్థానిక రెవెన్యూ కార్యాలయ ంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక అధికారుల సమాచారం మేరకు.. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు లేమిగా ఉన్న మాదసి కురుబ, మాదిరి కురుబ (ఎస్‌సి) కులానికి చెందిన కులధృవీకరణ పత్రం కోసం సదరు భాధిత అర్జీదారుడు ఎ.మనోహర్ కసాపురం-2 సచివాలయంలో అర్జీ దాఖలు చేశారన్నారు. కాగా ప్రభుత్వ చట్ట నిభంధనలలో సదరు కులం పేరు నమోదు లేమిగా ఉందని, ఈ విషయంలో ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి ఆదేశాల మేరకు తాము విధుల నిర్వహణతో సంపూర్ణ సహకారం అందిస్తామని తహశీల్దార్ బి.రాము భాధితునికి తెలియచేశారు. దీంతో సదరు భాధిత అర్జీదారుడుతో పాటు కుల సంఘం నాయకుడు రెవెన్యూ కార్యాలయంలో హల్‌చేస్తూ తహశీల్దార్‌ను నిలదీశారు. గుంతకల్లు పట్టణంకు పక్కనే ఉన్న వజ్రకరూరు మండల రెవెన్యూ కార్యాలయంలో నరేష్ అనే కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా తమ బంధువులు సదరు కులధృవీకరణ పత్రంను పొందారని, ఇక్కడ ఎందుకు ఇవ్వరని ప్రశ్నిస్తూ మీరు ఎంత మేరకు మొత్తం డిమాండ్ చేస్తున్నారని, అందుకు తాను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నానని బిగ్గరగా కేకలు వేస్తూ తహశీల్దార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో స్థానికంగా ఉన్న అధికారులు, సిబ్బంది అతని ప్రవర్తన పట్ల అసహనం వ్యక్తం చేస్తూ అధికారులుగా తమ స్థాయిలో విధులను నిర్వహిస్తున్నామని, సదరు కులంకు చెందిన వివరాలు తమ రికార్డులలో లేవన్న సత్యాన్ని గుర్తించాలని, మీ అర్జీపై ఉన్నతాధికారులకు నివేదికలను అందచేసి వారి ఉత్తర్వుల మేరకు న్యాయం అందచేస్తామని సముదాయించడం విశేషం.

# కమ్మూరులో గడప గడపకు మన ప్రభుత్వం

- హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



కమ్మూరులో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో బ్రోచర్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరుకాగా ఘన స్వాగతం లభించింది. స్థానిక పెద్దమ్మ-మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ బ్రోచర్లను పంపిణీచేసి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉరవకొండ తదితర గ్రామాల్లో కోర్టులో పెండింగ్‌లోవున్న ఇంటిస్థలాల సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని నియోజకవర్గంలో మరో 2వేల మందికి త్వరలోనే ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగారెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు దేవా, సుబ్బరత్నమ్మ, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మెన్ మేరీ నిర్మలమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు వడ్డే గంగాధర్, జేసీఎస్ కన్వీనర్ దేవేంద్ర, నాయకులు తుప్పటి హరీస్, బైరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

# దళితులను అవమానించిన ఆలయ పూజారి లింగాయత నాగరాజుపై చర్యలు తీసుకోవాలి

- ఎమ్మార్పిఎస్ నాయకుల డిమాండ్



నిరసన తెలియజేస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

**శెట్టూరు, జూలై 4 ప్రభాతవార్త**

గురుపౌర్ణమి సాక్షిగా దళితులను అవమానించి, ఆలయం నుంచి బయటకు వెళ్లిపోవాలని అవమానించిన పూజారి లింగాయత నాగరాజు ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో తిప్పనపల్లి దేవాలయం దగ్గర బైఠాయించి బాధితులతో కలిసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పిఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప ప్రమాదిగ, ఎమ్మార్పిఎస్ అనంతపురం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం తిప్పలపల్లి గ్రామంలో గల వీరమాస్యమ్మ దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా పూజారి లింగాయత నాగరాజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మొలకలేడు అంబేద్కర్‌నగర్‌కు చెందిన హరిజన తిమ్మరసు అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయంలోకి వెళ్లి పూజా కార్యక్రమంలో ఉన్నది గమనించిన అర్చకులు లింగాయత నాగరాజు, మాదిగల గుడిలోకి రాకూడదు మొదట బయటికి వెళ్లండి అని, కులం పేరుతో దూషించి అవమానించారు. ఈ విషయంలో మనస్థాపానికి గురైన హరిజన తిమ్మరసు, చేసేదేమీ లేక, స్థానిక ఎస్సై యువరాజుకి, ఎమ్మార్పిఎస్ నాయకులకు తెలియజేయగా, మంగళవారం ఉదయం 10 గంటలకు తిప్పనపల్లి దేవాలయం దగ్గర ప్రజా సంఘాల నాయకులతో కలిసి బయటాయించి, మాదిగల గుడిలోకి రాకూడదని, మొదట గుడి బయటకు వెళ్లిపోవాలని, అంటరాని వారిగా చూస్తూ.. కులం పేరుతో దూషించి అవమానించిన అర్చకులు లింగయత నాగరాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెట్టి తిప్పేస్వామి, మల్లెల మహేష్, నారాయణ, గజ్జల వన్నూరుస్వామి, చిరంజీవి యాటకల్లు రామ్మూర్తి, బాబు, రామన్న, విజయ్‌కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమానికే ప్రభుత్వ పథకాలు



ఎంపిపి విశాలాక్షి మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూలై 4 ప్రభాతవార్త**

ప్రజల అభ్యున్నతి, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎంపిపి విశాలాక్షి పేర్కొన్నారు. మండలంలోని ఊబిచెర్ల గ్రామంలో మంగళవారం సర్పంచు చిందబరయ్య అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు రూపాయి ఖర్చు లేకుండా అందించేందుకు ఈ కార క్యక్రమాన్ని చేపట్టామన్నారు. నెలరోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ధృవపత్రాలు కావాల్సిన వారికి అందచేయడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, వైస్ఎంపిపి నాగేశ్వరమ్మ, ఊటకల్లు సర్పంచు లహరి, నాయకులు లక్ష్మీనారాయణ, నారాయణస్వామి, రామరంగారెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఏపిఓకి సన్మానం



ఏపిఓని సన్మానిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, జూలై 4 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బదిలీపై వెళ్లిన ఏపిఓ కృష్ణమూర్తికి ఘనంగా మండల పరిషత్ అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా ఏపిఓ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. బెలుగుప్పలో 2.8 సంవత్సరాలు ఉపాధి పనులకు సంబంధించిన పనులను మండలంలో అందరికి పనిని కల్పించి వారితో ప్రశంసలు పొందానని తెలిపారు. ప్రతి ఒక్కరికీ బదిలీ అనేది ఉంటుందని, ఈ రోజు నేను ఏపిఓగా గుంతకల్లుకి ఏపిఓగా వెళ్తున్నానని తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న గుల్జారీలాల్ నందా సేవలు చిరస్మరణీయం

- మన్యం వీరుడు అల్లూరి ఉద్యమాలకు స్ఫూర్తి ప్రధాత
- ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ



ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త**

దేశానికి రెండు వర్యాయయాలు ప్రధాన మంత్రిగా పనిచేసిన అనుభవశాలి, భారతరత్న గుల్జారీలాల్ నందా, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకానంద, వంగవీటి మోహనరంగ చిరస్మరణీయులని విద్యావేత్త డి.ఎర్రిస్వామి పేర్కొన్నారు. నందా, అల్లూరి, రంగ జయంతి, వివేకానంద వర్థంతిలను పురస్కరించుకొని బుధవారం శ్రీ విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాధాశ్రమం ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యావేత్త డి.ఎర్రిస్వామి మాట్లాడుతూ గుల్జారీలాల్ నంద తొలిసారి జవహర్‌లాల్ నెహ్రూ మరణానంతరం, రెండవసారి లాల్‌బహుదూర్‌శాస్త్రి మరణానంతరం దేశ ప్రధాని బాధ్యతలు నిర్వహించారన్నారు. 1997లో ఆయనకు భారత రత్న పురస్కారం లభించిందని కొనియాడారు. బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి స్వాతంత్ర్యోద్యమంలో ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడి బ్రిటీష్ పాలకుల చేతిలో దేశం అమరుడయ్యారని ఆయన పోరటతత్వం నేటి యువతకు స్ఫూర్తి దాయకమని కొనియాడారు. జాతిని మేలుకొలిపిన ఆధ్మాత్మిక వేత్త స్వామి వివేకానంద, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన వంగవీటి మోహనరంగ స్ఫూర్తి ప్రధాతలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సహాయకులు మిడతల చంద్రమౌళి, రాంబాబు, ముద్దలాపురం రాజు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# 10న ఉరవకొండలో విద్యార్థి చైతన్య సదస్సు

- ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ విద్యార్థి ఐక్య వేదిక



చైతన్య సదస్సు కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త**

ఈనెల 10వ తేదీన ఉరవకొండ పట్టణంలో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ విద్యార్థి ఐక్య వేదిక ఆధ్వర్యంలో విద్యార్థి చైతన్య సదస్సు నిర్వహిస్తున్నట్లు ఐక్య వేదిక గుంతకల్లు డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ రాము తెలిపారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం ఐక్య వేదిక మండల అధ్యక్షులు కార్తీక్, ఉపాధ్యక్షులు ఆది తదితరులతో కలిసి సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ కనీస మౌలిక సదుపాయాలు కల్పించని పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, బాలికలపై హత్యాచారాలు తదితర అంశాలపై చైతన్య సదస్సు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్ శాంతకుమార్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి సంతోష్‌నాయక్, కార్యదర్శి కురుగుంట ఓబులేసు, గుంతకల్లు మండల అధ్యక్షులు ప్రసాద్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు మద్దలచెరువు వెంకీ, ప్రధాన కార్యదర్శి ఎం.ప్రకాష్ హాజరవుతారన్నారు.

# ఘనంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- నియోజకవర్గంలో కేక్‌లు కట్‌చేసిన అభిమానులు



అనంతపురంలో అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి

**ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త**

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు జిల్లా కేంద్రం అనంతపురంలో ఆయన నివాసగృహానికి వెళ్లి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, ఆయన అభిమానులు మాట్లాడుతూ పిలిస్తే పలికే నాయకుడు, కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన నేనున్నాని భరోసా ఇచ్చే ప్రియతమ నేత వై.మధుసూదన్‌రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఎన్నో ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వై.మధుసూదన్‌రెడ్డి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# తమ స్వార్థం కోసం కులాన్ని వాడుకోవడం సరికాదు

**తాడిమర్రి, జూలై 4 ప్రభాతవార్త** : తాడిమర్రి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి దళిత నాయకులు గణేష్ అనే వ్యక్తికి చెందిన చీనీ మొక్కలను నరికి వేయడంలో వైకాపా దళిత నాయకుల హస్తం ఉందని టీడీపీ నాయకులు ఆరోపించడం సరికాదని దళిత వైకాపా నాయకులు పెద్ద ఓబులేసు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పిఎస్ నాయకులు పెద్ద ఓబులేసు మాట్లాడుతూ.. స్వార్థం కోసం కులాన్ని అడ్డుపెట్టుకుని గణేష్ తదితర కార్యకర్తలు పార్టీ నాయకులను బెదిరించడం, అంటగట్టడం సరికాదన్నారు. వైకాపా నాయకులపై నిందలు వేయడం కోసం అతనే కొన్న మొక్కలను పెరికి వేసి ఆ దుశ్చర్యను ఎమ్మెల్యేకి, ముఖ్యమంత్రికి, వైకాపా నాయకుల మీద వేయడం సరికాదని అన్నారు. ఇందుకోసం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు సంఘటనా స్థలానికి చేరుకుని విషయం తెలియకుండా గణేష్ చెప్పిన మాటలను నమ్మి వైకాపా నాయకులపై నిందలు వేయడం అవివేకమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులతోపాటు దళిత నాయకులు లక్ష్మన్న, నరసింహులు, బండారు గణేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్ మీట్‌లో మాట్లాడుతున్న దళిత వైకాపా నాయకులు

# భూములిచ్చిన రైతన్నలకు పరిహారం చెల్లించి ముఖ్యమంత్రి పర్యటన చేపట్టాలి

- టీడీపీ యువ నేత ఉన్నం మారుతి చౌదరి



వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, జూలై 4 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ అధికారికి బ్రహ్మసముద్రం మండలం కోనాపురం పంచాయితీకి చెందిన పలువురు రైతులతో కలిసి టీడీపీ యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి వినతిపత్రం అందజేశారు. హంద్రీనీవా బ్రాంచ్ కెనాల్ కొరకు భూములు ఇచ్చిన రైతులకు వెంటనే వారి భూ పరిహారాన్ని చెల్లించిన తరువాత కళ్యాణదుర్గంలో సిఎం జగన్ అడుగు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. మీ నాన్న రాజశేఖర్‌రెడ్డి జన్మదినాన్ని రైతు దినోత్సవంగా జరుపుతున్న వెంటనే కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు నీళ్ల అందించే బృహత్తర కార్యక్రమానికి 1450 ఎకరాలు భూములు ఇచ్చిన రైతన్నలకు తక్షణమే డబ్బులు చెల్లించి రైతులపై నీకున్న మమకారాన్ని చాటుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు కేవలం 40 మంది రైతులకు మాత్రమే పరిహారం ఇచ్చారని, మిగిలిన రైతులకు పరిహారం ఇవ్వకుండా కళ్యాణదుర్గంలో పర్యటన చేపడితే నియోజకవర్గంలోని మిగిలిన రైతులతో కలిసి కచ్చితంగా అడ్డుకు తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటేశులు, మాజీ సర్పంచు దండు సత్యనారాయణ, మాజీ ఎంపిపి వన్నూరుస్వామి, చిన్నమల్ల చౌదరి, చంద్రమోహన్, బోయలపల్లి బొజ్జన్న, దాసరి గోపి, తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి రామ్మూర్తినాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణమూర్తి, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నమల్ల ఈశ్వర్, యల్లప్ప, చనమల్లప్ప, భాస్కర్, కరెన్న, దుర్గేష్, తిమ్మప్ప, శీనప్ప, మారెన్న, నాగరాజు, కరేగౌడ్, రాజన్న, నాగభూషణ, చనమల్లప్ప, రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

**గుడిబండ, జూలై 4 ప్రభాతవార్త**

గుడిబండ మండల పరిధిలోని పియన్ పాళ్యం గ్రామానికి చెందిన కురుబ నాగరాజు భార్య నాగవేణమ్మ (48) విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగవేణమ్మ తమ పొలంలో ఉన్న బోరు బావి దగ్గర స్టార్టర్ నేల మీద పడిపోయింది. ఆమె ఆ స్టార్టర్‌ను ఎత్తి నిలబెట్టే క్రమంలో విద్యుత్ సరఫరా ఉన్న వైరు తెగి స్టార్టర్ డబ్బాకు తాకడంతో ఆమెకు విద్యుత్‌షాక్ కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ముగ్గురికి వెళ్లి చేశారు. గ్రామంలో ఈ విషాధ సంఘటన చోటు చేసుకోవడంతో గ్రామస్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ అభిమతం

- సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి



మాట్లాడుతున్న బొమ్మనశ్రీరామిరెడ్డి



ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

శింగనమల, జులై 4 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ అభిమతమని సింగిల్‌విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెరవళి లో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యుల దయ దాక్షిణ్యాలతో పథకాలు అందేవని, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ వాలెంటరీ వ్యవస్థ ద్వారా నేరుగా అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి ధృవీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యోగేశ్వరి, రైతు సంఘం నాయకులు ఎన్‌వి.నారాయణ, పెరవలి గ్రామ సర్పంచు రాజు, తహశృల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలా కుమారి, ఆ పార్టీ నాయకులు గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు ఎకరాకు పదివేల సాగుసాయం అందించాలి

- ఏపి రైతు సంఘం సింగనమల నియోజకవర్గం కార్యదర్శి ఎం.రాము





వినతిపత్రం అందజేస్తున్న దృశ్యాలు

గార్లదిన్నె, జులై 4 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో సిపిఐ, రైతు సంఘం నాయకులు ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారులకు అందజేయడం జరిగింది. ఏపి రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సచివాలయాల దగ్గర రైతాంగ సమస్యలు పరిష్కారం కోరుతూ వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపులోభాగంగా కల్లూరు, అగ్రహారం, కల్లూరు 2 సచివాలయాల్లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.రాము, శర్మాస్‌వలి మాట్లాడుతూ.. ప్రభుత్వ విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతుకు రెండు లక్షల 45వేల రూఆపయలు రుణభారంతో ఉన్నారు. దేశంలో ఆత్మహత్యల్లో మన రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మహ్మద్ గౌస్, ఎం.మల్లికార్జున, బి.నారాయణస్వామి, వి.అంజినమ్మ, వెంకటేష్, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కురుబ వీరనారప్పను పరామర్శించిన బండారు శ్రావణిశ్రీ



వీర నాగప్పను పరామర్శిస్తున్న బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం గ్రామానికి చెందిన టీడీపీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కురుబ వీరనారప్ప అనారోగ్యంతో బాధపడుతూ జిల్లా కేంద్రంలోని గాయత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఆసుపత్రికి వెళ్లి వీరనారప్పను పరామర్శించారు. అనంతరం పెరవలి టీడీపీ నాయకులు మారుతి నాయుడు, కుమార్తె, నార్పల మండలం తుంపెర గ్రామానికి చెందిన రాజు కుమార్తె, యల్ల నూరు మండలం కాచర్ల కొండ గ్రామానికి చెందిన జయ శంకర్‌రెడ్డి కుమార్తె లు ప్రసవించిన విషయం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యు లను, చిన్నారులను ముచ్చటించి వచ్చారు. ఆమె వెంట టీడీపీ నేతలు మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, పెరవలి చిదానంద నాయుడు, బిసి బాబు, గుర్రం లక్ష్మీనారాయణ, దాదులూరు కృష్ణరెడ్డి, రవిశంకర్ తదితరులు ఉన్నారు.

# ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాలు...
## - గడపగడపలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

ఓబుళదేవరచెరువు, జూలై 4, ప్రభాతవార్త : ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత మన జగనన్నకే దక్కుంతుందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొండకమర్ల సచివాలయం-2 పరిధిలోని చెరువు మునెప్పగారిపల్లి, కొండ తిమ్మయ్యగారిపల్లి, నవాబుకోట, గజ్జిబండ తండా గ్రామాలలో అధికారులు, నాయకులతో కలిసి గడపగడప మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి మహిళలు మంగళహారతులు పట్టి అపూర్వస్వాగతం పలికారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అవ్వాతాతలను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి ఆశీస్సులు తీసుకున్నారు. చిన్నారులను, అక్కచెల్లెమ్మలను, అన్నతమ్ముళ్లను పలుకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారులకు తెలిపి వాటి పరిష్కారమార్గం చూపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిచడమే లక్ష్యంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు వెళుతున్నారన్నారు. ఇందులో భాగంగానే మరో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల వద్దకే 11 రకాల సర్టిఫికెట్‌లను అందించే బృహత్ కార్యక్ర మాన్ని ప్రారంభించా రన్నారు. అంతే కాకుం డా ప్రభు త్వ సంక్షేమ పథకాలు పొందని వారికి ప్రభు త్వ పథకాల లబ్ధి చేకూర్చు తాం న్నారు. తన సుదీర్ఘ పాద యాత్రలో ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసి ప్రజల గుండె ల్లో చిరస్థా యిగా చెరగని ముద్ర వేసుకున్నా దన్నారు. సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టాలంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్ర మంలో తహశీల్దార్ రామనాథరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రెడ్డెప్ప, ఎంపిపి తుమ్మల పర్వీన్‌భాను, జడ్పిటిసి కుర్లి దామోద ర్‌రెడ్డి, టౌన్, రూరల్ కన్వీనర్లు కోళ్ల క్రిష్ణారెడ్డి, మద్దె రాజునాయుడు, మార్కెట్ యార్డు ఛైర్మెన్ శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ రామసుబ్బా రెడ్డి, సర్పంచ్ శ్రావణి, మండల వ్యవసాయ సలహాదారు లక్ష్మిరెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జౌళి బాబా, కో ఆప్షన్ నిసార్ అహ్మద్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే

# నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు
## --వైఎస్సార్ సీపీ నేత, సీఈసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి

నల్లమాడ జూలై 04 ప్రభాతవార్త,

అర్హతే ప్రామాణికంగా కుల, మత పార్టీలకు అతీతంగా పేదల అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అమలు చేస్తున్నట్లు వైఎస్సా ర్ సీపీ నేత, సీఈసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గోపేపల్లి పంచాయితీ రాగానిపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు దుశ్శాలువ, పూలమాలతో ఆయనకు ఘనంగా సత్కరించి గ్రామంలో మహిళలు హారతులు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. ఆయా గ్రామాల ప్రజలు, కార్యకర్తలను ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 2014 ఎన్నికల ముందు వైఎస్సా ర్‌సీపీ లీడర్‌గా పుట్టపర్తి నియోజకవర్గంలో కీలకంగా వ్యవహరిస్తూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా మండలంలోని రాగానిపల్లి తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో తన సొంత నిధులతో బోరును తవ్వించి వాటికి అవసరమైన విద్యుత్, మోటర్లు, స్టాటర్లు, పైపులను సైతం సమకూర్చారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామంలో పర్యటించి తాను వేయించిన బోరును పరిశీలించి గ్రామ మహిళలతో కలిసి పూజలు నిర్వహించారు. కార్యకర్తలతో మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం క్షేత్రాయిలో కలిసి కట్టుగా కృషి చేయాలని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సా ర్ పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని కొత్తకోట సోమశేఖ ర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఒక్కో కు టుంబానికి అమ్మవడి, రైతు బరోసా,వైఎస్సార్ ఆసరా మరె న్నో పథకాలు అందించడం మన ముఖ్యమంత్రికే సాధ్యమైం దన్నా రు.ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న వైఎస్సా ర్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. వైసీపీ అధిష్ఠానం నిర్ణయానికి పార్టీలోని ప్రతి ఒక్కరు కట్టుబడి పనిచేయాల్సి ఉంటుందన్నారు. తాను ఎవరికి వ్యతిరేకం కాదని వచ్చే ఎన్నికల్లో అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చినా వారి విజయానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజల్లో గుర్తింపు ఉన్నవారికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జయమ్మ, రఘునాథరెడ్డి, రవియాదవ్, మంజుల, మహేష్, విశ్వనాథరెడ్డి, డీలర్ చెన్నుడు, రామకేశవ , ఎన్ఆర్ఐ సాంబశివారెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.



తాను వేసిన బోరును కాలనీ మహి ళలతో కలిసి పూజలు నిర్వహిస్తున్న కొత్తకోట

## జగనన్న సురక్షతో సమస్యల సత్వర సాధన

నల్లమాడ,

జూలై 04 ప్రభాతవార్త,

ప్రజలు ఎదురుకుంటున్న బాధలను సత్వరమే పరిష్కారం చేసి వారి సమస్యలను తీర్చడానికే జగనన్న సురక్ష పథకం కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీఓ కొండన్న పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వేళ్ళ మద్ది పంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్షా కార్యక్రమంలో వివిధ రకాల 700 ధృవ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎంపిడీఓ మాట్లాడుతూ గతంలో మీ అవసరాల కొరకు ప్రభు త్వం కార్యాలయాల వద్దకు వచ్చేవారని, ఇప్పుడు జగనన్న సురక్ష ద్వార మేమే మీ వద్దకు వస్తున్నాం కాబట్టి మీ సమస్యలు మాకు తెలియపరిచి మీరు మా చేత పనిచేయించు కోవాల్సి న బాధ్యత మీకుందన్నారు. వాలీం టర్లు, సచివాలయ సిబ్బంది జగనన్న సురక్ష గడప గడప సర్వే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించి కుటుంబాలకు అవసరమైన దృవీకరణ పత్రాలను మంజూరు చేయాలని ఎంపీడీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జునరెడ్డి, సర్పంచులు బొజ్జేనాయక్, పర్వతీబాయి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, వీఆర్ఓ పాపారాయుడు, పంచాయితీ కార్యదర్శులు త్రివేణి, భాస్కర్,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ

## ఓడీచెరువులో దొంగలు పడ్డారు
### - రూ 65 వేలు నగదు, 56 వేలు విలువ చేసే వెండి అపహరణ

ఓబుళదేవరచెరువు, జూలై 4, ప్రభాతవార్త : ఓడీచెరువు మండల కేంద్రంలోని ఓ ఇంటిలోకి దొంగలు ప్రవేశించి రూ 65 వేలు నగదుతో పాటు 750 గ్రాములు వెండి ఆభరణాలు ఎత్తికెళ్లారు. ఇందుకు సంబంధించి ఎస్సై గోపి, బాధితుడు సయ్యద్ కబీర్ తెలిపిన వివరాల మేరకు.... సయ్యద్ కబీర్ ఓడీచెరువు మెయిన్ రోడ్డులో జ్యువెలరీ దుకాణం నిర్వహిస్తున్నా డన్నారు. కాగా కబీర్ ఆదివారం సొంత పనిమీద ఊరివెళ్లాడన్నారు. అదే అదునుగా భావించిన దుండగులు సోమవారం తెల్లవారుజామున మేడపైన ఉన్న ఇంటి తలుపులు పెకలింగించి ఇంటిల్లోకి ప్రవేశించారన్నారు. ముందుగా దొంగలు ధనుమెడికల్స్ స్టోర్ మేడపైన ఉన్న ఇంటిలోకి ప్రవేశించి అక్కడ ఎటువంటి విలువ వస్తువులు, నగదు దొరక్కపోవడంతో పక్కనే ఉన్న జ్యువెలరీ షాపు యజమాని కబీర్ ఇంటిలోని ప్రవేశించారన్నారు. ఫ్రిజ్ కవర్‌లో ఉన్న తాళాలను తీసుకుని సునాయసంగా బీరువా తెరచారన్నారు. బీరువాలోని రూ 65 వేల నగదు, రూ 56 వేలు విలువగల 750 గ్రాములు వెండి నగలు దోచుకువెళ్లారన్నారు. బాధితుడు కబీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఎస్సై గోపి వెల్లడించారు. ప్రజలు ఎవరైనా ఏదేని కారణాల వల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై ప్రజలను కోరారు.



సిసి పుటేజీను పరిశీలిస్తున్న ఎస్సై

## 17వ విడత ప్రజా వేదిక సామాజిక తనిఖీ

నల్లచెరువు,

జూలై 4, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రం ఆవరణంలో మంగళవారం ప్రజా వేదిక సామాజిక తనిఖీ కార్యక్రమానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామాంజినేయులు అధ్యక్షత వహించారు. మండలంలోని గ్రామాల వారిగా సామాజిక బృందం పర్యవేక్షించి ఉపాది పనులను మండల ప్రజా వేదికలో డిఆర్‌లు గ్రామాల వారిగా ఉపాధి హామీ పైన 2022-23 సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులపైన ఈ రోజు ప్రజావేధిక సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఉపాధి పనులపై ఆరా తీసి లోటుపాట్లను గుర్తించారు. ఇందులో ఉపాధి కూలీలకు అయిన ఖర్చు రూ. 47121676, మెటీరియల్ పేమెంట్ గాను రూ. 9672237, మొత్తం ఉపాధి పనులకు గాను రూ. 56793913 ఈ మొత్తం ఉపాధి పనులకు గాను ఖర్చు పెట్టిన మొత్తం అని తెలిపారు. ఇందులో రికవరీ వచ్చిన అమౌంట్ రూ. 16165 రికవరీ అయిందని తెలిపారు. ఇందులో సామాజిక తనిఖీ కార్యక్రమానికి హాజరైన వారు అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రెహానా బేగం, ఎంపిడిఓ శకుంతల, అసిస్టెంట్ విజిలెన్స్ నాగేశ్వరరావు, ఎస్ఆర్‌పి కాంతయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ మంజుల, ఈసి బాలునాయక్, ఈసి టెక్నికల్ అసిస్టెంట్‌లు, సోషల్ ఆడిట్, డిఆర్‌పిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



ఉపాధి పనులపై లోటుపాట్లను గుర్తిస్తున్న ప్రాజెక్ట్ డైరెక్టర్

## ప్రజల వద్దకే సేవలు
### - జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నల్లచెరువు,

జూలై 4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎం.అగ్రహారం సచివాలయ నందు మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు ప్రతి సచివాలయంలోనూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు. మండల రెవెన్యూ అధికారి మరియు మండల డెవలప్మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిబంధనల ప్రకారం ప్రజా సమస్యలను, ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న 11 రకాల సేవలను ప్రజలకు అందుబాటు చేయడం జరుగుతున్నదన్నారు. వాలంటీర్‌ల ద్వారా గుర్తించిన సేవలను పరిధిలో నిర్వహించు జగనన్న సురక్ష నందు లబ్దిదారులకు సర్టిఫికెట్‌లను అందజేయడం,అలాగే ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అప్పటకప్పుడే పరిష్కరించే విధంగా ప్రణాళిక చేశారన్నారు. జగనన్న ఏ లక్ష్యంతో అయితే ఈ కార్యక్రమాన్ని చేపట్టారో ఆ లక్ష్యాన్ని సఫలీకృతం చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అలాగే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, ఎంపిడిఓ శకుంతల, తహసిల్దార్ రవికుమార్, వైస్ ఎంపిపి నారాయణ స్వామి, సింగిల్‌విండో అధ్యక్షులు జయచంద్రారెడ్డి, సర్పంచ్‌లసంఘం అధ్యక్షులు దాసరి శ్రీనాథ్‌ఎడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్, వైసిపి యువనాయకులు సానే హరినాథ్‌రెడ్డి, పొలం శివశంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లబ్దిదారులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి

## గడప వద్దకే సురక్ష పాలన అందిస్తున్న వైసిపి ప్రభుత్వం

తనకల్లు,

జూలై 4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఈతోడు గ్రామ సచివాలయాల పరిధిలో నిర వ్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలరోజుల పాటు ప్రతి సచివాలయంలోనూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు. మండల రెవెన్యూ అధికారి మరియు మండల డెవలప్మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజా సమస్యలను మరియు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న 11 రకాల సేవలను ప్రజలకు అందుబాటు చేయడం జరుగుతున్నదన్నారు. వాలంటీర్‌లు ద్వారా గుర్తించిన సేవలను పరిధిలో నిర్వహించు జగనన్న సురక్ష నందు లబ్దిదారులకు సర్టిఫికెట్‌లను అందజేయడం, అలాగే ప్రజల అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించే విధంగా ప్రణాళిక చేశారన్నారు. గత ప్రభుత్వం చేసిన అరాచకాలకు పూర్తిగా స్వస్తి చెబుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విధి విధానాలలో సమూలమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. జగనన్న ఏ లక్ష్యంతో అయితే ఈ కార్య క్రమాన్ని చేపట్టారో సఫలీకృతం చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అలాగే ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, కోఆప్షన్ సభ్యులు,ఎంపిటిసిలు, జేసిఎస్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచ్‌లు, వివిధ శాఖల చైర్మెన్‌లు, డైరెక్టర్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు,సోషల్‌మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జగనన్న సురక్ష పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

## అల్లూరి సీతారామరాజు 125వ జయంతి

నంబులపూలకుంట, జూలై 4, ప్రభాతవార్త:

విప్లవయోధుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని ధనియానిచెరువు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ గోపాల్ నాయక్ ముఖ్య అతిథి పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అలవర్చు కోవాలని అలాగే మన స్వతంత్రానికి అనేక ఉద్యమాలు చేసి ప్రాణాలు త్యాగం చేసిన యోధులలో ఒక్కడైన అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, పాఠశాల చైర్మెన్ రామ్మోహన, విధ్యార్థి తలదండ్రులు పాల్గొన్నారు.



అల్లూరి సీతారామరాజు గురించి విద్యార్థులకు వివరిస్తున్న ఎంఈఓ

## జగనన్న సురక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి, జూలై 4 ప్రభాతవార్త

మండలంలోని కమలపాడు గ్రామ సచివాలయం వద్ద మంగళ వారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్య క్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి దరఖాస్తు చేసుకున్న పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సచివాలయాల పరిధిలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుక న్నారు. భూ వివాదాలు, పెన్షన్, తదితర సమస్యల గురించి ప్రజలు ఎమ్మెల్యే దృష్టి తీసుకొచ్చారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా సమస్యలను పరిష్కరి స్తామని హామి ఇచ్చారు. అనంతరం దరఖాస్తు చేసుకున్న కులధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, తదితర పత్రాలను అర్హులకు ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాల రమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపిపి చెన్నప్ప, కాసా చంద్రమోహన్, తలారి నాగేష్, తహశీల్దార్ అలెగ్జాండర్, ఎంపిడిఓ లక్ష్మినారాయణ, ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

## బిజెపి ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ

తాడిపత్రిఅర్బన్, జూలై 4 ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్రమోడి 9 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మహాజన సంపర్క్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా మోడి ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన కేటాయింపుల గురించి తాడిపత్రి పట్టణంలోని చేనేత కాలనీలో స్థానిక బిజెపి నాయకులు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షులు మైతుకూరు ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఆశా కార్యకర్తల సమావేశం

యల్లనూరు,

జూలై 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి ఆశా కార్యకర్తలకు తెలియచేసి వాటి వల్ల కలుగు ప్రయోజనాల గురించి వివరించారు. అంతేకాకుండా గ్రామంలో ఎల్‌సిడిసి సర్వే గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రాముఖ్యత గురించి సర్వే ఈ నెల 17వతేదీలోపు ఖచ్చితంగా వారికి కేటాయించిన ఇళ్లను సందర్శించి ఏమైనా స్పర్శలేని మచ్చలు వున్న వారిని పిహెచ్‌సికి రెఫర్ చేయు విధంగా సూచనలు చేశారు. అదేవిధంగా ఫ్రైడే డ్రైడే పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మధుకుమార్, ఎఎన్ఎం, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

### ఆసుపత్రి సూపరింటెండెంట్ రామారావుకు అందచేస్తున్న డాక్టర్ అమర్ మహేష్

సర్వజన ఆసుపత్రికి ఫ్యాన్లు వితరణ

అనంతపురం ఓల్డ్‌టౌన్,

జూలై 4 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి అవసరమైన సీలింగ్ ఫ్యాన్లను నగరంలోని మార్క్ ఆసుపత్రి యాజమాన్యం సూపరింటెండెంట్ డాక్టర్ రామారావు సమక్షంలో అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అమర్‌మహేష్ మాట్లాడుతూ తమవంతు బాధ్యతగా సర్వజన ఆసుపత్రికి దాదాపు 40 వేల రూపాయల విలువచేసే 20 ఫ్యాన్లను అందచేయడం జరిగిందన్నారు. రోగుల సౌకర్యార్థం ఫ్యాన్లు వితరణ చేసిన మార్క్ ఆసుపత్రి యాజమాన్యాన్ని సూపరింటెండెంట్ అభినందించారు.



సూపరింటెండెంట్ రామారావుకు ఫ్యాన్లు అందచేస్తున్న దృశ్యం

## హర్షం వ్యక్తం చేసిన భాజాపా నాయకులు

ముదిగుబ్బ, జూలై 4 ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన పురందేశ్వరిని మంగళవారం బిజెపి రాష్ట్ర కౌన్సిల సభ్యులు సోముల ప్రకాష్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా సోముల ప్రకాష్ మాట్లాడుతూ పురందేశ్వరి సామాన్య కార్యకర్తగా 2014లో పార్టీలో చేరి పార్టీకి ఎనలేని సేవలు అందించి అంచలంచెలుగా ఎదిగి పార్టీలో ఉన్నత పదవిని అందుకుని రాష్ట్ర అధ్యక్షురాలిగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో పార్టీని తనవంతు కృషితో పటిష్టపరిచి రానున్న ఎన్నికల్లో బిజెపిని అధికారంలో తెస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య, పసుపులేటి వెంకటేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిని కలిసిన సోముల ప్రకాష్

## డెంగ్యూ నివారణ వారోత్సవాలపై ర్యాలీ

నార్పల రూరల్, జూలై 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నార్పల పురవీధుల్లో డెంగ్యూ నివారణ వారోత్సవాలపై మంగళవారం ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సీజనల్ వర్షాకాలం ప్రారంభం కావునా ఎక్కడైనా నీరు నిల్వ వున్న ప్రాంతాల్లో దోమలు పెరగకుండా స్ప్రే చేయించుకోవాలన్నారు. ఇంటిలో మరియు ఇంటి ఆవరణలో దోమలు వృద్ధి చెందకుండా డ్రైడే ఫ్రైడే వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వేపాకు పొగ వేసుకోవడంతో పాటు జాగ్రత్తలతో దోమల నివారణ చేయవచ్చన్నారు. ఈ ర్యాలీలో డాక్టర్ సాదియా, జిల్లా మలేరియా ఆఫీసర్ ఓబులు, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్లు కె.సత్యనారాయణ, మద్దయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీధర్‌మూర్తి, ప్రమీలమ్మ, అక్కులప్ప, హెల్త్ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కొరకు కౌన్సిలింగ్

నార్పల రూరల్, జూలై 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బి.పప్పూరు గ్రామంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కొరకు జిల్లా కో ఆర్డినేటర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో మంగళవా రం కౌన్సి లింగ్ నిర్వహించారు. ఉత్తీర్ణులైన విద్యార్థుల కు ర్యాంకింగ్ ఆధారంగా ఇంటర్ సీట్లు అలాట్ చేయడం జరిగిందన్నారు. అనంతరం ముఖాముఖిగా విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి భవిష్యత్తులో విద్య ప్రాధాన్యత గురించి, విద్య యొక్క విలువల గురించి తెలియచేశారు. అదేవిధంగా 2023 సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో బి.పప్పూరు గురు కుల పాఠశాల విద్యార్థి మధుసూదన్ రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో రాణించడంతో ముఖ్యమంత్రి జగన్‌మోహా న్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుని అభినందనలు పొందిన విషయం తెలియచేశారు. ఈ కౌన్సి లింగ్‌లో బి.పప్పూరు గురుకుల పాఠశాల ప్రిన్సి పాల్ లక్ష్మినారాయణ, కాలసము ద్రం ప్రిన్సి పాల్ దాదాపీర్, కనేకల్ ప్రిన్సి పాల్ వెంకట్‌నాయుడు, మలుగురు ప్రిన్సి పాల్ నూరుల్లా, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

## పిహెచ్‌సిలో ఆశా కార్యకర్తల సమావేశం

పెద్దపప్పూరు,

జూలై 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆశాకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆశా కార్యకర్తలు చేయాల్సిన పనులు, రాబోయే వర్షాకాలంలో కీటక జనిత వ్యాధుల నుండి సంరక్షణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. చిన్నపిల్లలు, కౌమారదశ పిల్లలు, గర్భవతులు, బాలింతల్లో కలుగు రక్తహీనతకు కారణాలు మరియు నివారణోపాయాల గురించి వివరించారు. కుటుంబ సంక్షేమం, కుటుంబ నియంత్రణ గురించి, తల్లిపాల ప్రాధాన్యత, కుష్టివ్యాధికి సంబంధించి మచ్చల గుర్తింపు గురించి, ఆరోగ్యశ్రీ ఫీడ్‌బ్యాక్ కేసుల గురించి, ఎన్‌సిడిసిడి ఐడిఎస్ ఫెర్మార్మెన్స్ గురించి వారికి వివరిం చారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ లక్ష్మీకుమారి, ఆరోగ్య పర్యవేక్ష కురాలు నాగరత్న, ఆరోగ్య పరిరక్షకుడు షర్మాస్‌వలి, సిహెచ్ఒలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కళ్యాణ్‌కుమార్

## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర డైరెక్టర్ లావణ్యకుమారి

తాడిపత్రిఅర్బన్,

జూలై 4 ప్రభాతవార్త

పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయాన్ని మంగళవారం పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్ర డైరెక్టర్ లావణ్యకుమారి (విజయవాడ) సందర్శించారు. ఆలయ కమిటీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి సూచనల మేరకు ప్రధాన అర్చకులు మురళీస్వామి ఆమెకు సాదరంగా ఆహ్వానం పలికి ఆలయ విశిష్టతను శిల్ప సంపద గురించి తెలియచేశారు. అనంతరం చింతలరాయుడు, ఆనందవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆమెకు స్వామివారి శేషవస్త్రం, ఆలయం చిత్రపటం అందచేశారు.



రాష్ట్ర డైరెక్టర్‌కు స్వామివారి చిత్రపటం అందచేస్తున్న అర్చకులు

## విశేష ప్రతిభ చూపిన విద్యార్థికి ల్యాప్‌టాప్ వితరణ

యాడికి, జూలై 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది 10వతరగతి ఫలితాల్లో ప్రథమస్థానంలో నిలిచిన సుస్వాగత్ అనే విద్యార్థికి బాబు జయంతిని పురస్కరించుకుని, మరోవైపు బాల్య స్నేహితుడు బాబు మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి స్నేహి తులు దాదాపు 34 వేల రూపాయల విలువ చేసే ల్యాప్‌టాప్‌ను విద్యార్థి తల్లిదండ్రులకు మంగళవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ, చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయనశాస్త్రం అధ్యాపకులు కుమార్, ఆకుల సురేష్, బాబు స్నేహితులు గుండా నారాయణస్వామి, ఎంపిటిసి రాజు, వలి, జనార్ధన, రమణ, మల్లికార్జున, వి.కుమార్, ప్రతాప్‌రెడ్డి, కోడి సునీల్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లెక్చరర్ కుమార్

## ఘనంగా వంగవీటి మోహన్‌రంగా జయంతి వేడుకలు

అనంతపురం ఓల్డ్‌టౌన్,

జూలై 4 ప్రభాతవార్త

వంగవీటి మోహన్‌రంగా 76వ జయంతి వేడుకలను అనంతపురం నగరంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని ప్రముఖులు, అన్ని పార్టీల నాయకులు, బలిజ కులస్తులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అనంతరం భవాని రవికుమార్, గల్లా హర్ష సహకారంతో 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంగా పేద, బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని తృణప్రాయంగా త్యజించిన వ్యక్తి అని, అహర్నిశలు తనను నమ్ముకున్న పేద ప్రజల కన్నీటిని తుడవడం కోసమే పనిచేశారన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా అని కొనియాడారు. జోహార్ వంగవీటిమోహన్‌రంగా అని నినాదాలు చేశారు. ఈ కార్య క్రమంలో క్యాటరింగ్ రవికాంత్ రమణ, అడ్వకేట్ ఆదెన్న, పగడాల మల్లికార్జున, పేరూరు శ్రీనివాసులు, డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య, లలిత్‌కుమార్, భవాని రవికుమార్, జయరాంరెడ్డి, రాయల్ మురళి, మాజీ జెడ్‌పిటిసి వేణుగోపాల్, పత్తి చంద్రశేఖర్, పుట్లూరు నారాయణస్వామి, మున్ననగర్ రమేష్, ఆకుల రాఘవేంద్ర, గల్లా హర్ష, సంజీవ రాయుడు, మణికంఠ బాబు, రాయల్ శ్రీనివాసులు, జంగంటి గోపాల్, ఎంవి చంద్రశే ఖర్, దివాకర్, మాగిసెట్టి చంద్రశేఖర్, కాయగూరల వెంకటేశులు, రొల్ల భాస్కర్, వెంకటనారాయణ, పణికుమార్, సంపత్, సుంకర రమేష్, జయకృష్ణ, సాగర్, ఆకుల ప్రసాద్, మణికంఠ, నవీన్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.



వంగవీటి మోహన్‌రంగా జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## పేదల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్న జగన్
### - ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి

నంబులపూలకుంట,

జూలై 4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎదురుదొన గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి పాల్గొ నడం జరిగింది. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలరోజుల పాటు ప్రతి సచివాలయం లోనూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు. మండల రెవెన్యూ అధికారి మరియు మండల డెవలప్మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యం లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజా సమస్యలను మరియు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న 11 రకాల సేవల ను ప్రజలకు అందుబాటు చేయడం జరుగుతున్నదన్నారు. వాలంటీ ర్‌లు ద్వారా గుర్తించిన సేవలను పరిధిలో నిర్వహించు జగనన్న సురక్ష నందు లబ్దిదారులకు సర్టిఫికెట్‌లను అందజేయడం, అలాగే ప్రజల అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించే విధంగా ప్రణాళిక చేశారన్నారు. గత ప్రభుత్వం చేసిన అరాచకాలకు పూర్తిగా స్వస్తి చెబుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విధి విధానాలలో సమూలమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. జగనన్న ఏ లక్ష్యంతో అయితే ఈ కార్య క్ర మాన్ని చేపట్టారో సఫలీకృతం చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అలాగే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, కోఆప్షన్ సభ్యులు,ఎంపిటిసిలు, జేసిఎస్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచ్‌లు, వివిధ శాఖల చైర్మెన్‌లు, డైరెక్టర్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు,సోషల్‌మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్‌లు, సచివాల య కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు, సచి వాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జగనన్న సురక్ష పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి

### నూతన ఎంఇఒలుగా బాధ్యతలు చేపట్టిన జిలాన్‌బాష, సంపూర్ణ

అమడగూరు, జూలై 4 ప్రభాతవార్త

అమడగూరు మండల ఎంఇఒగాలు మంగళవారం స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో మొదటి ఎంఇఒగా జిలాన్‌బాష, రెండవ ఎంఇఒగా సంపూర్ణ బాధ్యతలు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు చక్కటి భోజనం శుభ్రత పరిశుభ్రత మంచి నడవడికలు ఆటపాటలు నేర్పించే విధంగా చర్యలు తీసుకుంటామని వారు తెలియచేశారు.

